క్లుప్తంగా

స్టేట్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌ను కలిసిన నేతలు



జనగామ: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మాణిక్యరావు థాక్రేను హైదరాబాద్ గాంధీ భవన్‌లో శుక్రవారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పీసీసీ సభ్యులు, జనగామ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించారు.

దేవస్థాన డైరెక్టర్‌లకు సన్మానం



కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన కోటగిరి కుమార్‌గౌడ్, రంగాపురానికి చెందిన దుబ్బాక భాస్కర్‌రెడ్డి, మొండ్రాయికి చెందిన దొపాటి నర్సయ్య, రేగులకు చెందిన కల్వాని ఉప్పల్‌రెడ్డిలు పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్‌లుగా నియామకమై శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు మధుసూదన్, సైదులు, నాయకులు రాజిరెడ్డి, ప్రేమ్‌కుమార్, సతీష్‌గౌడ్ తదితరులు వారిని సన్మానించారు.

ప్రిన్సిపాల్‌కు పురస్కారం



జనగామ: జిల్లా కేంద్రంలోని ఏకశిల పబ్లిక్‌స్కూల్ ప్రిన్సిపాల్ ఇందిరా ఉపేందర్‌రెడ్డి విభూషన్ పురస్కారం అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో ప్రముఖ ఇట్రాడ్ సేవా సంస్థ సోచ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జేడీ లక్ష్మీనారాయణ, చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకులు గంగరాజన్, ఇట్రాడ్ సోచ్ సంస్థ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ భీంరెడ్డి, పద్మశ్రీ పద్మజా రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు.

కంప్యూటర్ బహూకరణ



లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేట కోదండ రామస్వామి ఆలయానికి నెల్లుట్ల కెనరా బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో రూ.25వేల విలువైన కంప్యూటర్‌ను బహూకరించారు. దేవాలయానికి సంబంధించిన కార్యకలాపాలు కంప్యూటర్‌లో చేసుకోవాలని మేనేజర్ శివశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వర్కింగ్ చైర్మన్ శ్రీనివాసు, ఈఓ లక్ష్మీ ప్రసన్న, సిబ్బంది మోహన్, రవితేజ, సరస్వతి, రాజు తదితరులు ఉన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



బచ్చన్నపేట: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కొన్నె గ్రామ సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్ అన్నారు. శుక్రవారం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో హైదరాబాద్‌కు చెందిన మల్లారెడ్డి –నారాయణ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు రక్తం, మూత్రం, బీపీ, షుగర్ పలు రకాల వైద్య పరీక్షలను నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచిత మందులను అందించారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లే స్థోమత లేక జబ్బులతోనే భాదపడుతూ ఉంటారని అలాంటి వారికి ఆస్పత్రి వారు క్యాంపులను నిర్వహించి వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. వైద్య శిబిరాన్ని నిర్వహించిన ఆస్పత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు భరత్, దశరథ్, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యలకు పాలకులే కారణం

కమలాపూర్: ప్రభుత్వాలు అవలంభిస్తున్న తప్పుడు విధానాలే రైతుల ఆత్మహత్యలకు కారణమని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక జాతీయ కన్వీనర్ దాసు సురేష్ తెలిపారు. కానిపర్తికి చెందిన రైతు బైరం జగన్ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా అతడి కుటుంబానికి శుక్రవారం సాయం అందించారు.

‘కంటి వెలుగు’ దేశానికే ఆదర్శం



కూనూర్‌లో కంటి వెలుగు ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజయ్య



వృద్ధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలింపూర్, బచ్చన్నపేటలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని అన్ని రాష్ట్రాలు అభినందిస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ సేవలను కోరుకుంటున్నాయని అన్నారు. పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రాన్ని కేవలం తొమ్మిది సంవత్సరాలలోనే సీఎం కేసీఆర్ అభివృద్ధి పథంలో నడిపించారని, రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను సీఎం అమలు చేస్తారని తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే మండలంలోని ఆలింపూర్ గ్రామంలోని కంటి వెలుగు కేంద్రాన్ని డీఎంహెచ్‌ఓ మహేందర్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ అశోక్‌కుమార్‌లు పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, సర్పంచ్‌లు వడ్డెపల్లి మల్లారెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, గంగం సతీష్‌రెడ్డి, మీస అయిలు మల్లయ్య, మధుప్రసాద్, మండల అధ్యక్షుడు బొడిగం చెంద్రారెడ్డి, మండల స్పెషలాఫీసర్ వినోద్‌కుమార్, తహసీల్దార్ వినయలత, ఎంపీడీఓ రఘురామకృష్ణ, మండల వైద్యాధికారి సిద్దార్థరెడ్డి, గిరబోయిన అంజయ్య, కృష్ణంరాజు, షబ్బీర్, రాజనర్సు, వినోద్ పాల్గొన్నారు.

కంటి సమస్యతో ఎవరూ బాధపడొద్దు

జఫర్‌గఢ్: కంటి సమస్యతో ఎవరు బాధపడకూడదన్నదే సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పేర్కొన్నారు. కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో భాగంగా మండలంలోని కూనూర్‌లో ఏర్పాటు చేసిన కంటి శిబిరాన్ని ఎమ్మెల్యే రాజయ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య కంటి వెలుగు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

రఘునాథపల్లి: అంధత్వ రహిత రాష్ట్రమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కోమళ్ల పీహెచ్‌సీ ఆవరణలో కొనసాగుతున్న కంటి వెలుగు క్యాంపును ఆయన సందర్శించి మాట్లాడారు. బతికుండగా రక్తదానం, చనిపోయాక నేత్రదానం ప్రతి ఒక్కరూ చేయాలని కోరారు.

స్టేషన్‌ఘన్‌పూర్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. సర్పంచ్ జక్కుల పరశురాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తాను నేత్ర దానం చేశానని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, రాజు, సర్పంచ్ కుమార్, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, జైపాల్‌రెడ్డి, వైద్యాధికారి రాజు, జెడ్పీటీసీలు అజయ్, రవి, తహసీల్దార్ అన్వర్, ఎంపీడీఓ హషిం, ఎంపీటీసీ సరోజన, సర్పంచ్‌లు మంజుల, శంకరి అనిత, రమేష్, వైద్యాధికారి మధుకర్‌యాదవ్, వైద్యులు స్వాతి, ప్రమీల, మోహిన్, నర్సింగ్‌గౌడ్, సర్పంచ్ పరుశరాములు, డాక్టర్ ప్రణీత, డాక్టర్ పద్మజ, అజయ్‌రెడ్డి, రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతికి కృషి చేయడం అభినందనీయం



టీషర్ట్స్‌తో విద్యార్థులు, దాత రవీందర్



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

లింగాలఘణపురం: పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడం అభినందనీయమని ఎంఈఓ చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మహత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వ్యవస్థాపకుడు గంటా రవీందర్ 123మంది విద్యార్థులకు స్పోర్ట్స్ టీ షర్ట్స్ బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ చంద్రారెడ్డి మాట్లాడారు. ప్రైవేట్ విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ముందుండాలని ఆకాంక్షించారు.

విద్యార్థులకు అవగాహన

జనగామ రూరల్: మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వంగాల రాజేందర్ అధ్యక్షతన 5 ఈ లైఫ్ విజన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విలువలు కేరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. 5ఈఎఫ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ రవికుమార్, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, నాగార్జునరెడ్డి, అంజిరెడ్డి, శారద పాల్గొన్నారు.

రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలి



జీపీ రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

బచ్చన్నపేట: గ్రామ పంచాయతీల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని మన్సాన్‌పల్లి జీపీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామస్తులు తమ ఇంటి, నల్లా పన్నులను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. గ్రామంలోని పల్లె ప్రగతి పనులను వంద శాతం పూర్తి చేసి గ్రామస్తులకు వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పంజాల తార, పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్, కారోబార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

బచ్చన్నపేట: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు సేవా కార్యక్రమాలను రూపొందించాలన్నారు. ఉపాధ్యాయులు మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసి సమాజ సేవకు ఉపయోగపడేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి డీపీఎల్ ఎన్ మూర్తి, సంఘం మండల అధ్యక్షుడు భాస్కరుని పృథ్వీరాజ్, కార్యదర్శి నవీన్‌కుమార్, నాయకులు బావండ్ల కృష్ణంరాజు, శివరాత్రి రాజనర్సు, నూకల నర్సిరెడ్డి, వేణుగోపాల్, కోటి, విష్ణుకుమార్, అశోక్, అరుణ, జ్యోతి, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

నియామకం



వెంకటస్వామి

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన గడ్డమీది వెంకటస్వామిని బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య శుక్రవారం ప్రకటించారు. ఈసందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ పదవిని ఇచ్చిన ఎమ్మెల్యే రాజయ్యకు, సహకరించిన చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఎంపీపీ, పార్టీ కోఆర్డినేటర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ సెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా శంకర్



శంకర్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన కొడిదేటి శంకర్ బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియామకమయ్యారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

ఎన్నిక



అంజయ్య

నర్మెట: మున్నూరు కాపు సంఘం ఎన్నికలను మండలకేంద్రంలోని శ్రీవెంకటేశ్వరాలయం ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. టౌన్ అధ్యక్షుడిగా జంగిటి అంజయ్య, ఉపాధ్యక్షుడిగా బత్తుల కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా చల్ల మల్లయ్య (విద్యుత్), కోశాధికారిగా పోతిరెడ్డి శ్రీధర్ ఎన్నికయ్యారు.

నివాళి



నివాళులర్పిస్తున్న భిక్షపతి

జనగామ రూరల్: జిల్లా డీవైఎఫ్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దూసరి నాగరాజు తల్లి మంగమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. ఈక్రమంలో మంగమ్మ మృతదేహానికి మాజీ కల్నల్ డాక్టర్ భిక్షపతి పూలమాల వేసి నివాళులర్పించారు. యాసారపు కర్నాకర్, రేవంత్, శివరాజ్, వినయ్‌కుమార్, రామకృష్ణ, సంతోష్, సందీప్, విష్ణు పరామర్శించిన వారిలో ఉన్నారు.

పరామర్శ

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లి సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి భర్త బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి అనారోగ్యంతో హైదరాబాదులోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈనేపథ్యంలో శుక్రవారం లింగంపల్లి సర్పంచ్ ఏదునూరి రవీందర్‌తో పాటు కొయ్యడ ఎల్లగౌడ్, కొయ్యడ సత్తయ్య, రచ్చ రవీందర్, కుమార్‌లు మనోజ్‌రెడ్డిని పరామర్శించారు.

చీడపీడలపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

నర్మెట: వరిని ఆశిస్తున్న చీడపీడలు, తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి ధరావత్ సంతోషి తెలిపారు. మండలంలోని మచ్చుపహాడ్, బొమ్మకూర్‌లలో శుక్రవారం ఏఈఓ వరలక్ష్మితో కలిసి వరి పొలాలను పరిశీలించి, రైతులకు పలుసూచనలు చేశారు. ఖరీఫ్ చివరిదశలో ఆశించిన కాండం తొలుచు పురుగు (మొగి పురుగు) గుడ్ల, కోశస్థ దశల అవశేషాలు వరికొయ్యల్లో మిగిలిపోవడంతో తిరిగి పంటకు తీవ్ర నష్టం కలుగ చేస్తున్నాయని అన్నారు. పిలకలను తీసి మొదల్ల వద్ద రంధ్రంలో పురుగులను గమనిస్తే నివారణకు క్లోరాన్ ట్రినిప్రోల్ 0.6%, లేదా కార్టెఫెడ్రా క్లోరైడ్ గుళికలను పొలంలో చల్లు కోవాలని నాట్లు వేసి 45 రోజులు దాటితే కార్టెఫైడ్రా క్లోరైడ్ పొడర్‌ను 2 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. వరిచేను ఎర్రబారి ఎండి పోతే స్ట్రెప్టోమైసిన్ మందును పిచికారీ చేసి మరుసటి రోజు పొటాష్ ఎకరాకు 15 కేజీలు చల్లాలని తెలిపారు.

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు



సమావేశంలో మాట్లాడుతున్న సాయన్న

జఫర్‌గఢ్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని అఖిల భారత రైతు సంఘం జిల్లా కార్యదర్శి అది సాయన్న పేర్కొన్నారు. మండల కేంద్రంలో రామాలయం అవరణలో రైతు సంఘం ముఖ్యకార్యకర్తలు సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అజ్జూరి వెంకన్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఎరువులు, పురుగుల మందుల ధరలను విపరీతంగా పెంచారన్నారు. అనంతరం 15 మందితో రైతు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అజ్జూరి వెంకన్న, కార్యదర్శిగా యాకుబ్‌పాష, ఉపాధ్యక్షులుగా పెండ్యాల సమ్మయ్య, మంద బుచ్చయ్య, సహాయ కార్యదర్శులుగా అన్నెపు అజయ్, అబ్బరబోయిన ముసలయ్య, కార్యవర్గ సభ్యులుగా యాకయ్య, రవిరాందాస్, కలకోట బుచ్చయ్య, తాడెం వెంకటయ్య, కొదారి మల్లేష్ పాల్గొన్నారు.

మహిళల స్వయం ఉపాధికి ప్రభుత్వం కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సావిత్రి

దేవరుప్పుల : మహిళల స్వయం ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ బస్వ సావిత్రి, జెడ్పీటీసీ పల్ల భార్గవి అన్నారు. శుక్రవారం మండలంలోని కడవెండి, సింగరాజుపల్లిలో డీఆర్‌డీఏ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ శిక్షణలో 35 సంవత్సరాల లోపు మహిళలు 30 రోజులు 90% హాజరు ఉండి నేర్చుకున్న వారికి కుట్టు మిషన్ అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ రామిరెడ్డి, వైస్ఎంపీపీ విజయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు బేతీలినా, మల్లేషమ్, సృజనారెడ్డి, ఎంపీటీసీ దుబ్బాక కవిత, పీఏసీఎస్ చైర్మన్ రమేష్ రెడ్డి, నూరోద్దీన్, వెంకట్ రెడ్డి, నల్ల ఉమ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్



వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

నర్మెట: వాహనదారులు సరైన ధృవపత్రాలు చూపకున్నా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకపోయినా వాహనాలు సీజ్ చేస్తామని సీఐ పాటి నాగబాబు హెచ్చరించారు. జనగామ–హుస్నాబాద్ రహదారిపై నర్మెటలో శుక్రవారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఎస్సై షేక్ జానీపాషాతో కలసి వాహన తనిఖీలు చేపట్టారు. మద్యంసేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ ధరించాలని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. తనిఖీల్లో హెచ్‌సీ గట్టయ్య, సిబ్బంది ధనుంజయ్, రమేష్, రాజు, పాషా, నాగేష్ పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పునకు ప్రజలు సహకరించాలి



హద్దులు నిర్ణయిస్తున్న సర్పంచ్, తదితరులు

చిల్పూరు: మండల కేంద్రంలో రోడ్డు వెడల్పుకోసం ప్రజలు సహకరించాలని సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రోడ్డు వెడల్పుకోసం ఉప సర్పంచ్ పిట్టల మహేందర్‌తో కలిసి హద్దులను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. మండల కేంద్రం ఏర్పడిన 4ఏండ్ల తర్వాత వెంకటేశ్వరపల్లి నుంచి చిల్పూరుగుట్ట మీదుగా చిల్పూరు నుంచి వెంకటాద్రిపేట గ్రామ క్రాస్ వరకు బీటీ రోడ్డు మంజూరు అయిందని అన్నారు. అందుకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దగ్గర నుంచి టవర్ వరకు రోడ్డు వెడల్పు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి అజీజ్‌పాషా, నాయకులు మాచర్ల ప్రవీణ్, డిష్ వెంకన్న, సట్ల రమేష్, గనగోని రమేష్, భోనగిరి స్వామి, రాజ్‌మహ్మద్, ఉట్కూరి సునయ్,తోట శ్రీను, సట్ల లింగయ్య ఉన్నారు.

కంటివెలుగు శిబిరాన్ని వినియోగించుకోవాలి



చికిత్సలు చేస్తున్న డాక్టర్ మనోజ్

దేవరుప్పుల : కంటివెలుగు శిబిరాలను వినియోగించుకోవాలని రైతుబంధు మండల కన్వీనర్, మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణమూర్తి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని హైస్కూల్, ధర్మాపురం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన రెండో రోజు కంటివెలుగు శిబిరంలో 298 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు యేల అనిల్‌కుమార్, మనోజ్‌ల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు రమాదేవి, అశోక్, ఎంపీటీసీలు రేణుక, ఉపేందర్, ఉపసర్పంచ్ దశరథ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్, సతీష్ పాల్గొన్నారు.

విరాళాల సేకరణ



నల్లకుంట తండాలో ఆలయ నిర్మాణానికి విరాళం అందిస్తున్న రాజన్న

దేవరుప్పుల : పాలకుర్తి నియోజకవర్గంలో ‘సద్గురు సేవాలాల్ మహారాజ్ – మేరమ్మ యాడి’ మందిర నిర్మాణం కోసం నల్లకుంట తండా సర్పంచ్ బానోత్ రాజన్న రూ.10,116 విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ రవి రాథోడు మాట్లాడారు. కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధరావత్ గణేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సంతోష్ నాయక్, శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శైలజ

జనగామ రూరల్: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి చుట్టు జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సైకాలజిస్టు శైలజ అన్నారు. శుక్రవారం జనగామలోని ఉన్నత పాఠశాలలో సహజ ఫౌండేషన్ హైదరాబద్‌లో ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కల్పించారు. యుక్త వయస్సులో ఎదురైయ్యే సమస్యలు, వాటిని అధికమించే విధానాలు వివరించారు. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత, బాలికలపై జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈసందర్భంగా 150 మంది విద్యార్థినులకు సానిటరీ న్యాప్కిన్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, సైకాలజిస్ట్ విజయ లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి సహకరిస్తా..



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్

జనగామ/స్టేషన్‌ఘన్‌పూర్/జనగామ రూరల్: జఫర్‌గఢ్: జిల్లా కేంద్రంలో తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం నూతన భవన నిర్మాణానికి, సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం జెడ్పీ కార్యాలయంలో ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ వసంత, చింత విక్రం, శ్రీనివాస్, పాల్గొన్నా రు. గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం క్యాలెండర్లను శుక్రవారం సీఐ రాఘవేందర్ ఆవిష్కరించారు. మేకల మల్లేశం, కరుణాకర్ పాల్గొన్నారు. జఫర్‌గఢ్‌లో తహసీల్దార్ స్వప్న, డీటీ సుమన్ ఆవిష్కరించగా.. రాజబీరయ్య, అజయ్ తదితరులున్నారు. తెలంగాణ ఇంటర్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఇంటర్ విద్యాధికారి శ్రీనివాస్ ఆవిష్కరించారు. బాబు, శ్రీనివాస్ ఉన్నారు.

బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందిస్తున్న విద్యార్థులు

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రమైన ఘన్‌పూర్ బస్టాండ్‌లో బస్‌పాస్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ జనసేన పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో ఆర్టీసీ కంట్రోలర్ రఘువీర్‌కు విద్యార్థులు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్‌పాస్ కౌంటర్ లేకపోవడంతో వివిధ కళాశాలల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణమే స్పందించి బస్‌పాస్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రశాంత్‌యాదవ్, వినయ్, రోహిత్, విశాల్, వినోద్ పాల్గొన్నారు.

భగీరథ పైపులైన్‌కు మరమ్మతు

సాక్షి ఎఫెక్ట్..



మరమ్మతు చేస్తున్న సిబ్బంది

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేటలో భగీరథ పైపు లైను లీకేజీతో నీరు వృథాగా పోతుంది. ఈనేపథ్యంలో సాక్షి దినపత్రికలో వార్త ప్రచురితమైంది. దీంతో సర్పంచ్ గట్టు మంజుల స్పందించి శుక్రవారం మరమ్మతు చేయించారు. ఈక్రమంలో స్థానికులు హర్షం వ్యక్తం చేయడంతోపాటు, సాక్షి దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ జూల పెద్దకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు గట్టు మల్లేశం, జీపీ సిబ్బంది ఉన్నారు.